# పగిలిన అద్దం

—ఎ. అరుణాదేవి

[గత సంచిక తరువాయి]

"నీవు ఒంటరిగా ఉండాలని మీ అమ్మకు చెప్పినా పరవాలేదంటూ ప్రయాణమవుతోంది. చూడమ్మా" ఫిర్యాదు చేశారు, నాన్న.

"మరేం పరవాలేదు. వెళ్ళండి. మీరు హార్ట్ ఎటాక్ కాబట్టి అమ్మ వెంట ఉండటం మంచిది నేనుండగలను లెండి. చిన్న పాపాయినేం కాను." నవ్వి అన్నాను.

"మా కేమో అంతేనమ్మా" అంటూ లేచిపోయారు, నాన్న రాత్రి సీతమ్మను తోడుగా ఉంచుకోమ్మా జాగ్రత్త హెచ్చరించింది అమ్మ

ఏమిటమ్మా మరీ భయం నీకు మీరేం నెలలు పోతారనా, వారాలు వెళ్తారనా? అంటూ, స్నానానికి లేచాను కారులేకుండా ప్రయాణమైన నాన్నతో

అదేమిటి నాన్న కారు లేకుండా వెళ్ళుతున్నారే? ఆశ్చర్యంగా ప్రశ్నించాను.

ఆ ఊరికి కారు వెళ్ళటం కష్టమమ్మా దారిఅంతా సరిగా లేదట. మొన్న వచ్చినప్పుడు రావన్న చెప్పాడు స్వ ఏమిటో మన దేశంలో ఇంకా పల్లెలు అనుకున్నత అభివృద్ధికి రాలేదు అంటూ కారు తుడుస్తున్న రఘుతో

మిస్టర్ రఘూ మేము వచ్చేసరికి ;2 రోజులు కావచ్చేమో ఇంటిదగ్గర జాగ్రత్తగా చూస్తూండు నాన్న మాటలు నవ్వొచ్చాయి నాకు. ఫారెన్ టూరు వెళ్ళేలాగ, నేనిక్కడ సంవత్సరాల తరబడి ఉండేలాగ మాట్లాడుతున్న వారి ధోరణి • నాపైగల ప్రేమకు కనులు చెమర్చాయి.

రాత్రి తొమ్మిదిగంటలు కావచ్చింది చిన్నగా చినుకులు రాలుతున్నాయి. హాల్లో కూర్చొని మాగజైన్ చదువుతున్న నా గగ్గరకు నేను భోజనానికి వెళ్ళొస్తాను వచ్చేసరికి కా...ల్యం కానిచ్చి చేతులు తుడుచుకుంటూ రఘు వచ్చాడు. పుస్తకం మూస్తూ

ఈ వర్షంలో హోటల్ కేం వెళ్తారు. ఇక్కడే భోం చేయండి నాకు ఎలాగు కంపెనీ లేదు.. ... అన్నాను, అతని ముఖభావాలు పరీక్షిస్తూ అతను పలుకలేదు. ఏం పలుకకుండా ఉన్నారు. మా ఇంట్లో భోం చేయకూడదా? అన్నాను, మళ్ళీ

అబ్బే పరోలా భావించకండి మీ మూలేకదా. నాకు హోటల్ భోజనం.

పరవాలేదు. రండి భోంచేద్దాం. చనువుగా అంటూ, _నింగ్ హాలు కేసి నడిచాను అతని భోజనం పై ఖరి చూస్తుంటే చాల మొహమాట పడుతున్నాడనిపించింది.

ఏమిటలా భోంచేస్తున్నారు. ఇలా తింటే హోటల్ కు గబ్బుదండగే నన్న మాట. అన్నతర్వాత, నాలిక కరుచుకున్నాను. ఏమిటలా నన్ను నేనే మర్చిపోతున్నాని తనసమక్షంలో నాకు తెలియకనే అతనితో ఇంత చనువుగా ఎలా మాట్లాడుతున్నాను?

నేనన్న మాటలకు తింటూన్న అతను కొద్దిగా తలపైకెత్తి చిఱునవ్వుతో నా వైపు చూచాడు. అతని రూపం అప్పుడు ఇంకా ఆకర్షణీయంగా, అతిమనోహరంగా ఉందనిపించింది నా హృదయం ఎందుకో పులకించింది. బరువుగా కనులను క్రిందికివాల్చి అన్నాను

మీరు ఎందుకో చాల మొహమాట పడుతున్నారు. ఇలా తింటే మీరు ఎలా పని చేస్తారు?

అతని ప్లేట్ లో రెండు స్వీట్స్ వడ్డించాను, అతను వద్దని చేయి పెట్టినా అతనిక పలకలేదు. మౌనంగా భోంచేయసాగాడు

భోంచేసి హాల్లోకొచ్చి కూర్చున్నాక ఆకుల పళ్ళెం టీపాయ్ పైనుంచి, వెడుతూన్న రఘుతో.



అప్పుడే వెళ్తున్నారే తాంబూలం వేసుకోండి, కుర్చీ జరిపాను అతని వైపుకు నా వంక ఒక్క క్షణం చూచి తటాపటాయించి చివరకు కూర్చున్నాడు

వక్కపొడి నవులుతూ ఈ మధ్య ఏమయినా పిక్చర్ చూచారా? ప్రశ్నించారు "దోరాహా" చూచాను చాల

[తరువాయి 14వ పుటలో]

# పగిలిన అద్దం

[10వ పుట నుండి]

పక్కనిచిత్రం ధమ్‌చాలబాగుంది శృంగారం ప్రాధాన్యంగాఉన్నా హిందూ సంస్కృతిపై పాశ్చాత్యనాగరికత జీవితంలో ఎలాతప్పటడుగులు త్రొక్కుచున్నదో, చక్కగా చిత్రీకరించబడి ఉంది ఇటువంటి చిత్రాలను మాచి జీవితాలను సరిదిద్దుకోనేటబనులు. ఆ చిత్రాల్లోగల చెడుసంఘటనలనే, నిత్యజీవితంలో అలవాటుచేసుకుంటున్న నేటి ఆధునాతన, సంస్కారహీనులను తలిస్తే మనోవేదనకల్గుతుంది. హిందూసంస్కృతిపై అతనిభావాలు నన్నాకర్షించాయి ఆ మాటలు విన్నంతసేపు తెలియని ఆవేశానికి లోనయ్యాను.

మీరు మాట్లాడుతూంటే అందంగా ఉంటారు. అన్నాను.

మీ కంటేనా మీ అందంలాగే మీ మనసుకూడ... అన్నాడు. ఆ మాటలు అమితసిగ్గును కల్గించాయి. నాచే ఆకర్షించబడిన వ్యక్తినుండి నేనూహించని మాటలు ఆవేశాన్ని, ఆరాటాన్ని కల్గించాయి పదేపదే ఆమాటలు గొంతచేస్తున్నాయి వర్షం ఎక్కువయింది ఉరుములు మెరుపుల ఉద్ధృతమైనాయి విసురుగా వీచినగాలికి నాపైటఅతనిముఖంపై పడింది.తనపైపడినపైటనుచేతులతో తీసాడు. అతనిచూపు నాపై నిల్చింది. అదిగమనించిన నేను సిగ్గుతో తలవంచి నాపైటలాగాను. పైటతోపాటే అతని చేయి నా చేతిని తాకగా నాలో గగుర్పాటు, ఉద్రేకం కల్గినాయి అతనా లాగే నన్ను చూస్తున్నాడు. వెంటనే పైట సర్దుకొని ఎందుకలా చూస్తారు? మిమ్మల్నిలా చూస్తుంటే నన్ను నేనే మర్చిపోతున్నాను. ఎర్రబారిన నేత్రాలతో, తాగినవాడిలా తడబడుతూ నన్ను సమీపించాడు నేనేమీ చెప్పలేని స్థితిలోనుండి అతని బలిష్ఠమైన బాహువులలో మల్లెపూవులా నలిగిపోయాను.

యథార్థంలోకి వచ్చిన నేను అదిరిపడ్డాను

క్షమించండి పొరబాటు జరిగింది. ఆవేశానికిలోనయి మీపట్ల అసహ్యంగా ప్రవర్తించాను మీకభ్యంతరం లేకపోతే, మీకిష్టమయితే వివాహంచేసుకుంటాను. జీవితంలో మీకెలాంటిలోటు రాకుండా ఉండటానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను రఘుమాటలు నాకు బాధ కల్గించాయి కళ్ళలో నీరు తిరిగింది- బాధతో దుఃఖాన్ని దిగమింగి ఒక్కొక్కమాటే చెప్పసాగాను-

వీలులేదురఘూ నన్ను నేను మోసం చేసుకున్నాను. అంతేకాదు- శేఖర్‌ను కూడ నాకు శేఖర్‌కు వివాహమయి ఏడాదయింది- చదువుపూర్తయ్యేదాక నన్ను తాకరాదని, అలాఅయితే తన చదువుకెక్కడ విఘ్నం కల్గుతుందన్న నెపంతో ఒక్కరే ఫారెన్ వెళ్ళారు- నిన్ను చూచిన రోజునుంచి నీ అందం, యవ్వనం నన్నాకర్షించి నాలో ఏదో తెలియనిబాధను సృష్టించాయి- ను విచక్షణా జ్ఞానంతో ఆలోచించుకొనే శక్తిని కోల్పోయాను- వయసులు తీసే పరువం ఊరుకోలేదు- మానసికంగా, శారీరకంగా చెడిననేను అటు శేఖర్‌కు కాని, ఇటునీక్కాని జీవితయోగ్యను కాను నైతికవిలువలను పాటించే అమ్మా నాన్న ఈ విషయంతెలిస్తే భరించలేరు ఈ సంఘటన నీలోనే గుప్తంగాఉంచు- అదే నిన్నర్థిస్తున్నాను రఘూ అంటూ దుఃఖంతో తలొంచుకున్నాను- రఘు నెమ్మదిగా కదిలిపోయాడు- కుమిలిపోయాను- కన్నీళ్ళు కార్చాను- ఈ సంఘటన మర్చిపోయి సుఖంగా జీవించగల ఆత్మస్థయిర్యం నాలోలేదు- హే భగవాన్ ......... ఏంచేయను? ఆ రోజే నాన్న, అమ్మవచ్చారు- మామూలుగానవ్వుతూ తిరగసాగానే కాని, వేదననన్ను కాల్చివేస్తుంది-ఇదినిజమా ?

కలా? భ్రాంతా? పిచ్చిగా ఆలోచించేదానిని రఘు మాత్రం ఎదుటనో కన్పించటంలేదు- బహుశా నాముందు రావటానికి మొఖంచెల్లక తప్పించుకున్న నా ఊహానబద్ధంచేస్తూ

చూచావమ్మా రఘు పనిమానేశాడు. కారణంలేకుండనే- అతనిని ఎక్కువ వొత్తిడిచేసి, అడగటం సభ్యత కాదని అలాగేనన్నాను ఇన్నాళ్ళనుంచీ రఘుకేవలం డ్రైవర్‌గా కాక, మనఇంట్లో వ్యక్తిలాగే ఆత్మీయతతో మెసిలేవాడు- ప్చ్. పోనీ, ఏంచేస్తాం. నాన్నగారి కంఠంలో బాధ ధ్వనించింది నేను మౌనందాల్చాను- అతనెందుకు మానేశాడో మాత్రం నాకు తెలుసు.

★ ★ ★

[తరువాయి 22వ పుటలో]


## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు 8-00

సంపాదకుడు .

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసిన చో బడయగలరు.

# పగిలిన అద్దం

[14వ పుటనుండి]

రోజులు భారంగా దొర్లుతున్నాయి అయినా ప్రతిమలో రగిలే ఆవేదన మాత్రం సమసిపోలేదు పైపెచ్చు దహించి వేస్తోంది- ఎవరికయినా చెప్పే బాధ కూడ కాదు జరిగిపోయిన గతమంతా ఎవర్లో ముల్లులో గ్రుచ్చుకుంటున్న సమయంలో శేఖర్ వస్తున్నాడనే వైర్- అతనికి తన మొఖమెలా చూపించగలదు? నాకోసం మదిలో ఎన్ని ఆశలు నింపుకొని వస్తున్నాడో. తననాదరించే శేఖర్‌కు ద్రోహం చేయలేదు. అనుక్షణం అశాంతితో, రగిలే వేదనతో అతనితో కలిసి జీవించే ఆత్మస్థయిర్యం తిలో లేదు ఈ సమస్య పరిష్కారం కావాలంటే ...... ఒక నిశ్చయానికి వచ్చినదాని లో ప్రతిమ పిచ్చిగా నవ్వుతుంది. తన వేలికి మెరుస్తున్న నీలిరాలి వజ్రపు ఉంగరం ఏదో సందేశానిస్తున్నట్టనిపించింది- ఒక్కక్షణం దానివంక అప్యాయతగా చూచుకొని, కాగితం తీసుకొని వ్రాయడం మొదలుపెట్టింది,

ప్రియమైన శేఖర్

నమస్కృతులు మీరీ ఉత్తరం చదివేసప్పటికే నేనుండను. ఈ నా మరణం నాలో జరిగే సంఘర్షణ భరించలేకనే గాని మీరెవరూ కారణం కాదు. జీవితంలో యవ్వనం ఎంత సుందరమైనదో అంత భయంకరం కూడ నిగ్రహం ఆ వయసులో ఉండటం సాధారణంగా సామాన్యులకు చేతకాదు- యవ్వనమనేది అద్దంలాంటిది. ఆ అద్దాన్ని జాగ్రత్తగా కాపాడుకున్నవాళ్ళు అందులో ప్రతిబింబం స్పష్టంగానే కన్పిస్తుంది కాని నిగ్రహమనేది చేయిజారే. యవ్వనమనే అద్దం పగిలితే అందులో ప్రతిబింబం వికృతంగా ఉంటుంది. ఇదంతా ఎందుకు చెప్పానంటే మీరు అర్థం చేసుకోగలరనే.

నా జీవితవృక్షం మోహావేశమనే పెను తుఫాను తాకిడికి నేలకొరిగింది- పగులుతీసిన పరువంలో నేను పగిలిన అద్దంతో సమానమయ్యాను- నన్నమితంగా ప్రేమించే మీతో పతితనయిన నేను ఆనందంగా జీవించే అర్హతను కోల్పోయ్యాను- నాకు తెలియకనే ప ఆకర్షణ శక్తికోనశమయి అతనికి... నాశీలాన్ని...... అర్థం చేసుకోగలరనుకుంటాను నాన్న నన్నెంతగా రాబంగా పెంచారో, మీరు నన్నెంత ఆదరించారో గుర్తొస్తున్నకొద్దీ ఆవేదన పొంగుతూ ది, మీకు నేనిచ్చిన ప్రతిఫలమేమిటి? వివాహితనయిన నేను, మీ భార్యనైన నేను చేసిన ఈ పొరబాటు జీవించినంత కాలము నన్ను చిత్రవధ చేస్తుంది. నా సర్వావయవాలు అవమానంతో కుంచించుకు పోతున్నాయి- ఈ బాధ భరించటం కన్నా మరణమే శరణ్యం- నాలాంటి అపవిత్రురాలు మీ పేరు ఉచ్చరించే అర్హతకూడ లేదేమో అన్యూనమైన మీ జీవితంలో విషజ్వాలలను ప్రజ్వలింపచేయలేకనే.........

నా ఈ ఆఖరి ఉత్తరం- మీరు సౌఖ్యంగా ఉండాలని సదాకోరుతూ నేను నిష్క్రమిస్తున్నాను-

— సెలవ్
మీది కాలేని......
ప్రతిమ.

చాలా Thanks అండీ, మిమ్మల్ని చాల యిబ్బంది పెట్టినాను, క్షమించాలి, వెళ్తొస్తా!

ఏమిటండోయి, బావగారు ఏదో అనుకున్నా మొత్తానికి పెద్ద లెక్చరే యిచ్చేసారు, ప్రస్తుత పరిస్థితుల మీద అ......చాల గట్టివారే.

మీరా! ఎప్పుడొచ్చారు బావగారూ ఏదో చల్లగాలి పీలుద్దామని Park వస్తే ఎప్పుడో చిన్నప్పుడు నా దగ్గర చదువుకొన్నట్లు గుర్తుపట్టి పలకరించాడు ఏం చేస్తున్నావయ్యా? అంటే, పత్రికా విలేఖరినని చెప్పి, Interview యిమ్మని బలవంతం చేసి యిప్పుడొదిలాడు

మొత్తానికి ఘటివారే, పత్రికలకెక్కేసారు నేనప్పుడే అనుకొన్నా ఎవరో విలేఖరని ఇంతకీ అ చెప్పినవన్నీ నిజమైన అభిప్రాయాలేనా లేక ఏదో మద్దతు కబుర్లా!

ఇదిగో బావగారూ! నేనసలే నిక్కచ్చి మనిషిని! ఇక్కడో మాట అక్కడో మాట చెప్పే రాజకీయకుణ్ణిగాను, ప్రజాభిప్రాయం కావాలనుకున్నాడు. నా అభిప్రాయం అడిగాడు ఉన్న విషయం చెప్పా! ఎవడికో భయపడి మద్దతుకబుర్లు చెప్పాల్సిన ఖర్మ నాకులేదు. నాకేమైనా ఉద్యోగమా, సద్యోగమా, పోతుందని బెంగెట్టుకోవడానికి.

అబ్బేత ప్పేందుకూ! చాల మంచిపని చేసారు. ప్రస్తుతానికి సెలవామరి. ★

# గుసగుసలు

[6వ పుటనుండి]

రాష్ట్రం కావాలంటే ప్రధాని పంచసూత్ర ప్రణాళికని, పంచవర్ష ప్రణాళికగా మార్చకుండా వెంటనే మన ప్రభుత్వం అమలుపర్చడమే మంచిదంటాను

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చిన యెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

ఉదయా ప్రింటర్స్

ఫోన్: 43173

సుల్తాన్ బజార్, హైదరాబాదు